# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

కామారెడ్డి | సోమవారం, | పేజీలు: 8

సంపుటి: 2 సంచిక: 217 | జూన్ 3, 2024 | వెల: రూ.3/-


# పరేడ్ గ్రౌండ్స్ లో

## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెప్తూ సోనియా వీడియో సందేశం
- రాష్ట్ర అధికారిక గేయం ఆవిష్కరణ

2



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఆదివారం ఉదయం సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్స్ ఈ వేడుకలు జరిగాయి. ఉదయం 9.30 గంటల సమయంలో గన్పార్కుని అమరవీరుల స్తూపం వద్ద సిఎం రేవంత్రెడ్డి, మంత్రులు నివాళులు అర్పించారు.

## అవతరణ అంటే కేసీఆరకు అగౌరవం

- మీడియాతో చిట్చాట్లో సీఎం రేవంత్రెడ్డి ఫైర్ అవతరణ ఉత్సవాల్లో పాల్గొనని నాయకుడు
- ప్రతిపక్ష నేత ఎలా అవుతాడు?
- కేసీఆర్ కు తెలంగాణ సెంటిమెంట్ లేదు...
- ఉన్నదంతా వ్యాపారమే ఉత్సవాలకు సోనియా వస్తారని ఆశిస్తున్నాం...
- త్వరలో పీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం ఉంటుందని వెల్లడి

2



తెలంగాణ అవతరణ దినోత్సవమంటే ప్రతిపక్ష నేత కేసీఆర్కు గౌరవం లేదని.. ఈ ఉత్సవాల్లో పాలుపంచుకోని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దేశ విభజన తర్వాత కావాలని ఓ రోజు ముందే ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొనే పాకిస్తాన్ తరహాలో.. కేసీఆర్ సైతం ఒక రోజు ముందు తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకొన్నారని వ్యాఖ్యానించారు.

## నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా.. కోమటిరెడ్డికి హరీశ్రావు కౌంటర్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మతిభ్రమించిందని.. ఆయన డాక్టరుకు చూపించుకోవడం మంచిదంటూ మాజీ చంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.

మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాలతో ప్రభుత్వాలు నడుపుతున్నారని చెప్పడానికి ఆ ఆరోపణ ఒక ఉదాహరణ అంటూ ధ్వజమెత్తారు.

## జిల్లాకో మెడికల్ కాలేజీ

తెలంగాణ ఏర్పడిన తర్వాత వైద్య రంగంలో వచ్చిన మార్పు జిల్లాకో మెడికల్ కాలేజీ సాధనే అని చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. ఇందులో ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 700. ఉస్మానియా, గాంధీ, వరంగల్ (కాకతీయ), ఆదిలాబాద్ (రిమ్స్) కాలేజీలు ఉండేవి. ఈ నేపథ్యంలో పేదలకు స్పెషాలిటీ సేవలు అందించడంతోపాటు, డాక్టర్ కావాలనుకునే విద్యార్థుల కలను సాకారం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సంకల్పించింది.

ఇందులో భాగంగా 2016లో 4 మెడికల్ కాలేజీలు సిద్దిపేట, మహబూబ్ నగర్, నల్లగొండ, సూర్యాపేటలో ప్రారంభించారు. దీంతో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 1640కి పెరిగింది. 2021లో సంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల, వనపర్తి, కొత్తగూడెం, నాగర్ కర్నూల్, రామగుండంలలో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయిబీ నాటి సీఎం కేసీఆర్ వీటిని స్వయంగా ప్రారంభించి, ఒకేరోజు తరగతులు ప్రారంభించి రికార్డు సృష్టించారు. దీంతో రాష్ట్రంలో మరో 1200 ఎంబీబీఎస్ సీట్లు పెరిగాయి.

2022లో నిర్మల్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, జనగాను, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, సిరిసిల్ల, వికారాబాద్లో మరో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయి. దీంతో రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సంఖ్య 26కు పెరిగింది.

## ట్యాంక్ బండ్ పై ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు



## ఎగ్జిట్ పోల్స్‌కి విలువ లేదు



2024 సార్వత్రిక ఎన్నికల విజయావకాశాలపై పలు సర్వే సంస్థలు వెలువరించిన ఎగ్జిట్‌పోల్స్‌కు విలువ లేదని పశ్చిమబెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్‌ను రెండు నెలల క్రితమే 'ఇంట్లో తయారుచేసినవి'గా దీదీ పేర్కొన్నారు. ఇంతకుముందు కూడా ఈ అంచనాలేవీ నిజం కాలేదని విమర్శించారు. ఇండియా కూటమిలో చేరతామని, ప్రాంతీయ పార్టీలతో కలిసి పనిచేస్తామని ఆమె తెలిపారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.

తెలంగాణలో నిరుద్యోగులకు టీజీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్ వినిపించింది. ఆర్టీసీలో త్వరలోనే 3 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లోని బస్ భవన్ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జనార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. అనంతరం టీజీఎస్‌ఆర్టీసీ భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సజ్జనార్.. గత రెండేళ్లలో 1500 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో




## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ, రాజేష్ , ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

9.55 గంటలకు పరేడ్ గ్రౌండ్స్కు చేరుకున్నారు. సీఎం రేవంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. వివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర అధికారిక గేయంగా ఖరారు చేసిన అందెశ్రీ రచన 'జయ జయహే తెలంగాణ.. సంక్షిప్త రూపాన్ని ఆవిష్కరించారు. ఈ గేయాన్ని వినిపిస్తున్న సమయంలో కవి అందెశ్ భావోద్వేగంతో కన్నీటి పర్యంతమవడం కనిపించింది. కేసీఆర్ కోసం ప్రత్యేకంగా సోఫా...: రాష్ట్ర ఆవి ర్భావ వేడుకలకు రావాలంటూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు సీఎం రేవంత్ ఆహ్వానం పంపిన విషయం తెలిసిందే. ఆదివారం పరేడ్ గ్రౌండ్స్ సభలో ముందు వరసలో కేసీఆర్ కోసం ప్రత్యేకంగా సోఫా ఏర్పాటు చేశారు. కేసీఆర్కు కేటాయించిన స్థానం అంటూ కాగితంపై రాసి ఉంచారు. సోనియాగాంధీ వీడియో సందేశం వేడుకలకు ముఖ్య అతి దిగా సోనియాగాంధీని సిఎం రేవంత్ ఆహ్వానించినా.. అనివార్య కారణాలతో రాలేకపోయారు. అయితే తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సోనియా ఒక వీడియో సందేశం పంపారు. పరేడ్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ తెరలపై ఈ సందేశం వీడియోను ప్రదర్శించారు. "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎందరో అమరవీరుల త్యాగఫలం, రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి 2004 లో కరీంనగర్ సభలో హామీ ఇచ్చాను. అది సొంత పార్టీలో అసమ్మతి స్వరాలకు కారణమైంది.

కొందరు నేతలు మా నిర్ణయంతో విభేదించారు. అయినా మాట నిలబెట్టుకుంటూ తెలంగాణ ఏర్పాటు చేశాం. ఇప్పుడు రాష్ట్ర ప్రగతికి కట్టుబడి ఉన్నాం. సీఎం రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ హామీలు నెరవేరుస్తుంది. ప్రజలకు శుభం జరగాలి. జైహింద్.. జై తెలంగాణ అని వీడియో సందేశంలో సోనియా పేర్కొన్నారు.

# అవతరణ అంటే కేసిఆరకు అగౌరవం

కేసీఆర్కు తెలంగాణ సెంటిమెంట్ ఏమీ లేదని, ఉన్నదంతా వ్యాపారమేనని విమర్శించారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "అమర వీరుల స్తూపం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటుతో మాకు సంబంధం లేదు. ఎన్నికల కోడ్ కాబట్టి అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లడానికి ఈసీ అనుమతి అవసరం. మేం ఈసి నుంచి అనుమతి తీసుకున్నాకే ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించాం. ఆరోగ్య సమస్యల రీత్యా ఆమెకు సుదీర్ఘ ప్రయాణాలు ఇబ్బందికరం. ఆమె రావాలని ఆశిస్తున్నాం.. అమరులంటే కేసిఆర్క ద్వేషమెందుకు? రాష్ట్ర అధికార చిహ్నంలో అమరవీరుల స్తూపం పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్న కేసీఆర్, కేటీఆర్లకు.. అమరవీరులు, వారి కుటుంబాలు, అదురవీరుల స్తూపం అంటే ఎందుకు ద్వేషం? రూ.వెయ్యి కోట్లతో హుస్సేన్ సాగర్ లో బుద్ధ విగ్రహం పక్కనే అమర వీరుల స్థూపం కట్టాలని 2014లో జరిగిన మహానాడులో నేను డిమాండ్ చేశాను కూడా. రాష్ట్ర గీతం, చిహ్నంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించలేదన్న బీఆర్ఎస్ ఆరోపణలు సరికాదు. ఆహ్వానించేందుకు అపాయింట్మెంట్ కోరాం. కానీ వాళ్లు రోడ్డెక్కి తాము చెప్పేది చెప్పేశారు. ఆవిర్భావ వేడుకలకు దత్తాత్రేయ, కిషన్రెడ్డి, ఇంద్రసేనారెడ్డిలను కూడా ఆహ్వానించాం. తెలంగాణ అమరవీరులను గుర్తించడానికి కమిటీ వేశాం. గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఎఫ్ఐఆర్ సేకరణ కోసం ప్ర త్యేక వ్యవస్థ ఏర్పాటు చేశాం. గేయంలో మార్పులపై అందెశ్రీనే అడగండి రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతను పూర్తిగా రచ యిత అందెశ్రీకి అప్పగించాం. అందులో పదాల మార్పు, సంగీత దర్శకుడిగా కీరవాణిని ఎంపిక చేసే నిర్ణయం కూడా అందెశ్రీదే. ఈ విషయంలో కేసీఆర్, కేటీఆర్లాగా మేం కాంట్రాక్టులు ఇవ్వలేదు. ఔట్ సోర్సింగ్ చేసి కమీషన్లు పొందలేదు. అధికారిక చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం తొలగింపుపై ఎలాంటి నిర్ణయం జరగలేదు. సమ్మక్క సారక్క, జంపన్నలను చంపినవారిగానే కాకతీయులను చూస్తాను. రెడ్డి, కమ్మ, వెలమ రాజులుగా చూడను. బీఆర్ఎస్ రాజకీయం చేయలేదు రాష్ట్రంలో కరెంట్ కోతల్లేవు. సాంకేతిక అంతరాయాలు కూడా బాగా తగ్గాయి. రాష్ట్రంలోని ఏ సబ్ స్టేషన్కైనా వెళ్లి లాగ బుక్స్ ను తనిఖీ చేయడానికి సిద్ధం. బీఆర్ఎస్ పాలనలో సైతం అంతరాయాలు ఉండేవి. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ చేస్తున్నట్టుగా అప్పుడు మేం రాజకీయం చేయలేదు. హైదరాబాద్ను పదేళ్లు ఉమ్మడి రాజధాని చేస్తే మూడేళ్లకే ఏపీవారు వెళ్లిపోయారు. ఇప్పుడు గడువు పొడిగించాలని కోరడంలో అర్థం లేదు. పేద రైతులకే రైతు భరోసా! వానాకాలం పంటలకు రైతు భరోసా అమలుపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. లక్ష ఎకరాల వ్యవసాయేతర భూములకు గతంలో రైతుబంధు ఇచ్చారు. 'నేను అడ్డగోలుగా చేశా... మీరూ చేయాలి' అని కేసీఆర్ అంటున్నారు. సంపన్నులు, లేఅవుట్లకు కాకుండా అర్హులైన రైతులకే ఇస్తాం. పేదలకు సాయం చేయడమే ప్రభుత్వ పథకాల లక్ష్యం. ప్రభుత్వ పథకాలకు అర్హత తెల్ల రేషన్కార్డు, పేదరికమే. ఆర్టీసీ బస్సు చార్జీలు చెల్లించే స్తోమత గల మహిళలు స్వచ్ఛందంగా ఉచిత ప్రయాణాలను విరమించుకోవాలని అప్పీల్ చేస్తాం. లి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. కొత్త విగ్రహం రూపకల్పన బాధ్యతను ఫైనార్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్కు అప్పగించాం. ఉద్యమ సమయంలో తెలంగాణ యువత గుండెలపై 'టీజీ' అనే అక్షరాలను పచ్చపట్టు పొడిపించుకున్నారు. అందుకే 'టిఎస్'కి బదులు 'టీజీ'గా మార్చాం. నేటితో తెలంగాణకు సంపూర్ణ విముక్తి సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం ఏర్పాటై పదకొండో సంవత్సరంలోకి అడుగుపెడుతోందని, ఏళ్ల తరబడి సాగిన ఉద్యమంలో పాలు పంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగు లు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహి ళలు, రాజకీయ పార్టీల నేతలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలరీవంచిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. 'ఈ ఏడాది జూన్ 2కు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ రోజుతో తెలంగాణ స్వరాష్ట్రానికి సంపూర్ణ విముక్తి లభించింది. విభజన చట్టం ప్రకారం ఇకపై తెలంగాణకు మాత్రమే హైదరాబాద్ రాజధానిగా ఉంటుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సింహభాగం మన ప్రజలకే దక్కుతాయి. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. గత పదేళ్లలో తెలంగాణలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టడంతో పాటు, ఇంతకాలం కోల్పో యిన ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తాం. తెలంగాణ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం.

ప్రజా పాలనను అందిస్తాం. అన్ని రంగాల్లోనూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలు, సరికొత్త విధానాల రూపకల్పన మొదలైంది.' అని శనివారం ఒక ప్రకటనలో సీఎం రేవంత్ వెల్లడించారు.

# నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా.. కోమటిరెడ్డికి హరీశ్రావు కౌంటర్

తాను నా కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్లింది వాస్తవం.. అయితే నేను అమెరికా వెళ్లినట్టు, ప్రభాకర్ రావును కలిసినట్టు మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను" అని హరీశ్ రావు చెప్పారు. "నేను అమెరికా వెళ్లి, ప్రభాకర్రావుని కలిసినట్లు రుజువు చేస్తే అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయడానికి నేను సిద్ధం. రుజువు చేయకపోతే వెంకట్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయాలి. నేను ఏ దేశం వెళ్లాను, ఏ హొటల్లో ఉన్నాను తదితర వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. నా పాస్పోర్ట్ సహా ఇతర వివరాలు తీసుకొని బహిరంగ చర్చకు వస్తాను. పాస్పోర్టులో ఇమిగ్రేషన్ ఇన్ అండ్ అవుట్ వివరాలు ఉంటాయి. కనీస జ్ఞానం లేకుండా పబ్లిసిటీ కోసం కోమటిరెడ్డి మాట్లాడటం చౌకబారుతనం." అంటూ హరీశ్ రావు దుయ్యబట్టారు. కోమటిరెడ్డి దగ్గర ఉన్న వివరాలతో రుజువు చేయాలని, ఆధారాలతో రావాలని డిమాండ్ చేస్తున్నాను. ఆధారాలతో రాని పక్షాన బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. కోమటిరెడ్డి చెప్పిన తేదీన, చెప్పిన టైంకి అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తాను, మీ ఆధారాలతో మీరు రండి. చిల్లర వ్యాఖ్యలు చేయడంమాని పాలనపై దృష్టి సారించాలి. నిరాధార నిందలు వేసి నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకునే చౌకబారు ప్రయత్నాలు మానుకొని కోమటిరెడ్డి తన హుందాతనాన్ని నిలుపుకోవాలి" అంటూ హరీశ్ రావు హితవు పలికారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.. గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్..

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గన్పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. ఆ తర్వాత పరేడ్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ పతాకావిష్కరణ అనంతరం సీఎం రేవంత్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ప్రముఖ కవి అందెశ్రీ రచంచిన తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుదీర్ఘంగా ప్రసంగించిన సీఎం రేవంత్.. అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనం అంశాలు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలని వెల్లడించారు.

ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఆడబిడ్డలు, ట్రాన్స్జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని... పైసా ఖర్చు లేకుండా ఆడబిడ్డలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా వెళ్లే అవకాశం ఈ పథకం కల్పిస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ అన్నది కాంగ్రెస్ పేటెంట్ పథకం అని. దీని ద్వారా తొలి సారి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి ఐదు లక్షలు ఉన్న పరిధిని డిసెంబర్ 9, 2023 నుండి పది లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఇళ్లులేని నిరుపేదలకు సీఎం రేవంత్ గుడ్న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో లక్షల మంది ప్రజలు సొంత ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్న సీఎం.. వారి కలలు నెరవేర్చేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.

ఈ ఒక్క ఏడాదే 22,500 కోట్ల రూపాయలు వెచ్చించి... పేదల కోసం 4,50,000 ఇళ్లు నిర్మించబోతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇవ్వబోతున్నామని.. ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# చేపల కోసం ఎగబడ్డ జనాలు.. దెబ్బకు చెరువంతా ఖాళీ..




సాధారణంగా.. గ్రామాల్లో ఉన్న చెరువుల్లోని చేపలను మత్సకారులు పట్టుకుని.. అమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. అయితే.. చెరువుల్లోని చేపలను అప్పుడప్పుడు మిగతావాళ్లు కూడా పట్టుకుంటారు. కానీ.. ఏదో గాలంలాంటివి వేసి ఒకటో రెండో చేపలు పట్టుకునే ఛాన్స్ ఉంటుంది. పట్టుకోవచ్చు కదా అని వలలు వేయనీయరు. అదో నియమం ఉంటుంది. కానీ.. ఈ గ్రామంలో మాత్రం ఊరు ఊరంతా వలలు పట్టుకుని.. చెరువు మీద దండయాత్ర చేశారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న చెరువును కదనరంగం చేసేశారు. పట్టుకున్నోళ్లకు పట్టుకున్నన్ని అన్నట్టుగా.. చేపలు పట్టుకుపోయారు. ఆపడానికి పోలీసులను కూడా లెక్కచేయకుండా చెరువు మొత్తం లూటీ చేశారు. ఒక్కసారిగా ఊరి జనాలంతా దండెత్తటంతో.. చెరువు మొత్తం ఖాళీ అయిపోయింది. ఈ ఘటన.. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నెరడ గ్రామంలో జరిగింది. గ్రామంలోని పెద్ద చెరువులో ఎప్పటిలాగే మత్స్యకారులు చేపలు పడుతుండగా.. వేల సంఖ్యలో గ్రామస్థులంతా ఒక్కసారిగా చేపలు పట్టేందుకు తరలివచ్చారు. దీంతో.. ఆ చెరువంతా పుష్కరాన్ని తలపించింది. ఒక్కసారిగా ఎగబడ్డ గ్రామస్తులు.. వలలతో చెరువులో దిగి లూటీ చేశారు. దొరికినోళ్లకు దొరికినన్ని చేపలు పట్టుకుని అక్కడి నుంచి పరుగులు పెట్టారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందజేయగా.. హుటాహుటిన చెరువు దగ్గరికి చేరుకున్నారు. గ్రామస్థులను ఆపేందుకు ఎంతగా ప్రయత్నించినా.. వాళ్ల ప్రయత్నాలు ఫలించలేదు. పోలీసులను ఏ మాత్రం లెక్క చేయకుండా గ్రామస్థులంతా చేపల వేటలో నిమగ్నమయ్యారు. అయితే.. పెద్ద చెరువు లూటీ అవడం ఇది మొదటిసారేం కాదు. మూడో సారి అని కొందరు గ్రామస్థులు చెబుతున్నారు. మృగశిర కార్తె సమీపిస్తున్న వేళ.. గ్రామస్థులకు ఈ చెరువుపై హక్కు ఉంటుందని తెలిపారు. అందుకే ఇక్కడ గ్రామస్థులు చేపలు పట్టుకుంటున్నారని వివరించారు. అయితే.. చెరువును లూటీ చేయడానికి గ్రామస్థలకు హక్కు ఉంటుందని.. ఈ క్రమంలో గొడవలు జరగలేదన్నారు. అయితే.. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కాంపల్లి గ్రామంలోని చెరువులో కూడా ఇలాగే జరిగింది. మత్స్యకారులు చేపలు పడుతున్న సమయంలో.. వేలాదిగా తరలివచ్చిన గ్రామస్థులు చేపలను పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో మత్స్యకారులకు, గ్రామస్థులకు ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సద్దుమణిగేలా చేసేందుకు ప్రయత్నించారు. కానీ.. పోలీసుల మాటలను ఏమాత్రం లెక్కచేయకుండా.. తోసుకుంటూ వెళ్లి మరీ చేపలను పట్టుకున్నారు. వేలాదిగా వచ్చిన గ్రామస్థులను అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేశారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

ఎలక్ట్రిక్ బస్సులను కలుపుకుని మొత్తంగా 2990 కొత్త బస్సులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త బస్సులకు అనుగుణంగా 3 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ అనుమతితో వాటిని వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని వెల్లడించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ కుటుంబం తరపున అమరులకు ఘన నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు 2011లో 29 రోజుల పాటు 'మేము సైతం' అంటూ సకల జనుల సమ్మెను కొనసాగించారని తెలిపారు. దేశ చరిత్రలో జరిగిన అతి పెద్ద సమ్మెల్లో సకల జనుల సమ్మె ఒకటిగా నిలిచిందన్నారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున 56,604 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. 'బస్ కా పయ్యా నహీ ఛలేగా' నినాదంతో చేపట్టిన సమ్మె తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే సంస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేశామని, ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమ స్ఫూర్తితో పని చేస్తుండటం వల్లే మహాలక్ష్మి విజయవంతంగా అమలవుతోందన్నారు. మహాలక్ష్మి పథక అమలుకు ముందు ప్రతి రోజు సగటున 45 లక్షల మంది ప్రయాణిస్తే.. ప్రస్తుతం రోజుకి సగటున 55 లక్షల మంది టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు 7 ఏళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న 2017 వేతన సవరణను చేసి.. ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్ ను సంస్థ ప్రకటించిందన్నారు. పెండింగ్ లో ఉన్న 9 డీఏలను మంజూరు చేశామని చెప్పారు.

# ట్యాంక్ బండ్ పై ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం రాత్రి ట్యాంక్బండ్ ఘనంగా జరిగాయి. వర్షంలోనే ఆవిర్భావ ఉత్సవాలు కొనసాగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరవ్వగా, ఆయనతో కలిసి సీఎం రేవంత్రెడ్డి, సిఎస్ శాంతి కుమారి, మంత్రులు ట్యాంక్ బండ్ప ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారుల నృత్యాలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పూర్తి తెలంగాణ గీతాన్ని వినిపించారు. జయ జయహే తెలంగాణ గేయం 13.5 నిమిషాల పూర్తి వెర్షన్ విడుదల చేశారు. గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణిలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించడానికి నగరవాసులు భారీగా తరలివచ్చారు. దీంతో ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. లైటింగ్, భారీ ఎస్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశారు.

# జిల్లాకో మెడికల్ కాలేజీ


చివరి దశగా గతేడాది మరో 8 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా... ఈ ఏడాది ఎన్ఎంసీ తనిఖీ ప్రక్రియ జరుగుతోంది. వీటికి కూడా అనుమతులు వస్తే జిల్లాకో మెడికల్ కాలేజీ పూర్తి కానున్నది. ఇక వీటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. గుండెపోట్ల చికిత్సకు స్టెమీ' గుండెపోట్లను వెంటనే గుర్తించి చికిత్స అందించేందుకు స్టెమీ కార్యక్రమం ప్రారంభించింది. ఇందులో భాగంగా ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజీఎం, రిమ్స్ ఆదిలాబాద్, ఖమ్మంలో క్యాథ్ ల్యాబ్లను ఏర్పాటు చేశారు. టీ డయాగ్నొస్టిక్స్ వ్యాధుల నిర్ధారణలో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు టీ డయాగ్నొస్టిక్స్ను ప్రారంభించింది. ఇందులో 135 రకాల రోగనిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేస్తారు. ఆటో ఆనలైజర్లు, డిజిటల్ ఎక్స్-రేలు, అల్ట్రాసౌండ్ స్కాన్ మెషీన్లు, 2-డి ఎకో, మామోగ్రామ్, హై ఎండ్ డయాగ్నొస్టిక్ పరికరాలు ఈ హబ్లో అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో పీహెచ్సీలు మొదలు అన్ని స్థాయిల దవాఖానాలను టీ డయాగ్నొస్టిక్కు అనుసంధానం చేసింది. దీంతో పేదలు అటు చికిత్సకు, ఇటు వ్యాధి నిర్ధారణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. గర్భిణులకు చేయూత... 2017లో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్తో బహుళ ప్రయోజనాలు కనిపించాయి. ప్రభుత్వ దవాఖానాల్లో పరీక్షలు, ప్రసవం చేయించుకునే మహిళలకు మూడు విడతలుగా మొత్తం రూ.12 వేలు, ఆడపిల్లల జన్మిస్తే మరో రూ. వెయ్యి అదనంగా నగదును అందించింది. అదనంగా తల్లీబిడ్డకు అవసరమయ్యే వస్తువులతో కూడిన రూ. 2 వేల కిట్ను అందించింది. గతేడాది చివరినాటికి దాదాపు 14 లక్షల మంది ఈ పథకంతో లబ్ది పొందారు. అలాగే గర్భిణుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు న్యూరటిషన్ కిట్ల పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేసింది. కొత్తగా స్పెషాలిటీ సేవలు గత ప్రభుత్వం ఏరియా, జిల్లా, సూపర్ స్పెషాలిటీ దవాఖానాలను బలోపేతం చేసింది. ముఖ్యంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రతి జిల్లా కేంద్రంలోనూ జిల్లా దవాఖాన మంజూరైంది. దీంతో ప్రజలకు సమీపంలోనే స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలోని 27,500 పడకలకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించే కార్యక్రమం గతేడాది పూర్తయింది. సూపర్ స్పెషాలిటీ వసతుల మెరుగు కోసం హైదరాబాద్ నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(టిమ్స్) పేరుతో 26 ఏప్రిల్ 2022న అల్వాల్, గడ్డి అన్నారం, ఎర్రగడ్డ ప్రాంతాల్లో టిమ్స్ నిర్మాణానికి అప్పటి సీఎం కేసిఆర్ భూమి పూజ చేశారు. ఇవి ఎయిమ్స్ మాదిరి స్వయం ప్రతిపత్తి గల వైద్య విజ్ఞాన సంస్థలుగా సేవలందించనున్నాయి. అల్వాల్లో 28.41 ఎకరాల్లో రూ.897 కోట్ల ఖర్చుతో, గడ్డి అన్నారంలో 21.36 ఎకరాల్లో రూ.900 కోట్ల ఖర్చుతో, ఎర్రగడ్డలో రూ.882 కోట్ల ఖర్చుతో పనులు ప్రారంభం అయ్యాయి. అదనంగా నిమ్స్ లో 2000 సూపర్ స్పెషాలిటీ పడకల పనులు ప్రారంభం అయ్యాయి. వరంగల్లో 24 అంతస్థులతో హెల్త్ సిటీ నిర్మాణం తుది దశలో ఉంది. రూ.1200 కోట్ల వ్యయంతో 2021 జూన్లో 59 ఎకరాల్లో పనులు మొదలయ్యాయి. ఇక్కడ 34 విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందిస్తారు. ఇవన్నీ పూర్తయితే 8,200 సూపర్ స్పెషాలిటీ పడకలు అందుబాటులోకి వస్తాయి.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్.రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్, తదితరులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ,నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటా పాటలతో అలరించారు.

# తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ నందు జండా ఎగరవేసిన చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2: కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని, జెండా ఎగరవేయడం జరిగింది గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం భాష కోసం అలుపెరుగక సాగిన సమరంతో అవతరించిన రాష్ట్రం తెలంగాణ మరియు ఆత్మగౌరవమే ఉద్యమ ఊపిరిగా అసువులు జాసిన అమరుల త్యాగాలను 60 ఏళ్ల ప్రజా పోరాటాన్ని సోనియమ్మ సంకల్పాన్ని స్మరిచ్చుకుంటూ దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకొని నవ శకానికి నంది పలుకుతూ



ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోని వైస్ చైర్ పర్సన్ ఉర్దొండ వనిత రవి, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మారువలేనివి

**– లచ్చపేటలో ఘనంగా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు**
**– కాంగ్రెస్ నాయకులు అన్వర్ ఖాన్**



దుబ్బాక:జూన్02, (తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట బస్ స్టాండ్ లో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ పాడల వినయ్ కుమార్, 11 వార్డు ఇన్చార్జి అన్వర్ ఖాన్, కో ఒప్షన్ మెంబర్ రఫీ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సంతోషం వ్యక్తపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందులో సమీయుద్దీన్, అఫ్సర్, అజ్మత్, రహీమ్, యసీన్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువచేసిన రేషన్ బియ్యం పట్టివేత




తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) : జూన్ 02: రెబ్బెన మండలంలో ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ మరియు పోలీసులు నిర్వహించిన దాడులలో మండల కేంద్రంలోని వడ్డేపల్లి రాజమణి శ్రీపతికి చెందిన షాప్ నంబర్ 4 లొ ఉండాల్సిన బియ్యం కంటే అదనంగా 9 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం అధికంగా ఉండడం, శంకర్ లాల్ జైస్వాల్ సంతోష్ జైస్వాల్ కు చెందిన షాప్ నంబర్ 22 లొ ఉండాల్సిన బియ్యం కంటే సుమారు 11 క్వింటల్లా రాయితీ బియ్యం పట్టివేత. లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ దరకు అమ్ముకోవడం జరుగుతుందని సమాచారం రావడంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు పోలీస్ అధికారులు సంయుక్తంగా వెళ్లి దాడులు నిర్వహించి, దొరికిన బియ్యాన్ని సీజ్ చేసి, నలుగురి పై కేసు నమోదు చేశారు. లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసినట్లు మా దృష్టికి వస్తే, డీలర్ షాప్ లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో సిఐ చిట్టిబాబు, ఎస్సై చంద్రశేఖర్,ఎన్ఫోర్స్మెంట్ డిటీ లు రాజకుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పై సమస్యలుంటే పిర్యాదు చేయవచ్చు

**– మెదక్ ,నర్సాపూర్ నియోజకవర్గాల కౌంటింగ్ అబ్జర్వర్ సమన్ జిత్ సెన్ గుప్త.**
**– సంగారెడ్డి , పటాన్చెరు కౌంటింగ్ అబ్జర్వర్ వి ఎం ప్రజాపతి.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ పై సమస్యలుంటే నేరుగా ప్రజలు,ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పిర్యాదు చేయవచ్చన్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పై మెదక్ ,నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలు సమస్యలుంటే నేరుగా కలెక్టర్ కార్యాలయ గెస్ట్ హౌస్ సూట్ నంబర్ 2 లో ఉన్న కౌంటింగ్ అబ్జర్వర్ సమన్ జీత్ సెన్ గుప్త కు పిర్యాదు చేయవచ్చని లేదా ఫోన్ నంబర్ 7815906368 లో కూడా పిర్యాదులు చేయవచ్చని ,సంగారెడ్డి , పటాన్చేరు నియోజకవర్గాల ప్రజలు కౌంటింగ్ అబ్జర్వర్ అందరం ఉన్నాము ప్రజాపతి కి నేరుగా ఐ డి ఓ సి మెదక్ సూట్ నంబర్ 3 లో పిర్యాదులు చేయవచ్చని లేదా 7815905679 కు ఫోన్ కూడా సంప్రదించవచ్చని,సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కురుకోటి ఐ డి ఓ సి సూట్ నెంబర్ 1 లో నేరుగా సంప్రదించి ఫిర్యాదులు చేయవచ్చని లేదా ఫోన్ నంబర్ 9652875704 లో సంప్రదించవచ్చని వారు ఆదివారం వేరు వేరు ప్రకటనలో తెలిపారు.


## మైసమ్మ తల్లి పూజలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో మైసమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గ్రామం మహిళలు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు






తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 2: ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపనికి పూలమాలతో నివాళులర్పించి కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారము రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముందుగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అమరవీరుల స్తుపానికి జిల్లా ఎస్పి కొట్టిరెడ్డి, తో కలిసి పుల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర పోరాటం లో అమర వీరుల త్యాగాలు మరువలేవని, ఉద్యమం లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్పీ కొట్టి రెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్,ట్రిని కలెక్టర్ ఉమా హారతి, పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, జడ్ పి చైర్ పర్సన్ సునితా మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, , జిల్లా అధికారులు , ప్రజా ప్రతినిదులు ఉద్యోగులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయం

**– తనేదర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు**
**– మాజీ అధ్యక్షులు శంకర్ గౌడ్**




తెలంగాణ కెరటం గజ్వెల్ డివిజన్ ప్రతినిధి జూన్ 02: రెండు రోజుల్లో ఎంపి ఎన్నికల ఫలితాల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ పార్టీ కంచుకోట అని నిరూపిస్తామని తానేధర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు,మాజీ అధ్యక్షులు గొల్లపల్లి శంకర్ గౌడ్,అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల్లో వచ్చే పార్లమెంట్ ఫలితాల్లో మెదక్ గడ్డమీద వెంకట్రాం రెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే మొదటి స్థానంగా గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు గులాబీ అధినేత కేసిఆర్ అని కొనియాడారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి రాష్ట్రంలో ఒక బలమైన ఆర్థిక సామాజిక పునాదిని వేశారని తెలిపారు.కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని పని చేసి,వరి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మన గులాబి అధినేత కేసీఆర్ ది అని అన్నారు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్,అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండ బెట్టింది ని మండిపడ్డారు.ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.వంద అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,వంద రోజులలో ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి,వరి పండించే రైతులకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు ఎన్నికల కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు.ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కెసిఆర్ హయాంలోని ఇంటింటికి మంచి నీళ్ళు,కేసీఆర్ కిట్,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని,రైతు బంధు,రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం

**– సీపీఐ జాతీయ పార్టీ ప్రత్యేక తెలంగాణ కోసం తీర్మానం చేశాకనే మిగతా పార్టీలు చేశాయి**
**– సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు**
**– జెండా ఎగుర వేసి సీనియర్ నాయకులను సన్మానించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమని తమ జాతీయ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తీర్మానం చేసిన తర్వాతనే బిజెపి మిగతా పార్టీలు తీర్మానం చేశాయనీ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక ధర్మ భిక్షం భవన్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిజాం కు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి భూమి భుక్తి విముక్తి కొరకు తిరుగులేని పోరాటం నిర్వహించి 4500 మంది అమరులై 4లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేసిన ఘనత సిపిఐ ది అన్నారు. 1969లో, 1980లో జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కమ్యూనిస్టులు వీరోచిత పోరాటం నిర్వహించారని అన్నారు. 2009లో వరంగల్ డిక్లరేషన్ ఇచ్చి ఉమ్మడి తెలుగు రాష్ట్రం విడిపోకుండా ఉండేందుకు సిపిఐ పదివేల కోట్లు తెలంగాణకు కేటాయించాలని కోరిందన్నారు. ఎంతోమంది యువకులు అమరత్వం పొందగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ దిగివచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది అన్నారు. తెలంగాణ జేఏసీ ఉద్యమంలో ఉద్యోగులు యువకులు ఆర్టీసీ కార్మికులు కర్షకులు పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ పదేళ్ళు అధికారంలో ఉండి నీళ్లు, నిధులు, నియామకాల అంటే లక్ష్యాలను నెరవేర్చకుండా ఏడు లక్షల కోట్ల అప్పులను ప్రజల నెత్తిన పెట్టిందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నిధులు ఉద్యోగాల అభివృద్ధి పేరుతో వచ్చిన కాంగ్రెస్ కు తామంతా సహకరించామని కాంగ్రెస్ ప్రభుత్వం అందరిని కలుపుకుపోయి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి,పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు,గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్,ఎండి పాషా, దంతాల పద్మ రేఖ, పెండ్రకృష్ణ, దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్ ,మల్లికార్జున్, బూర సైదులు, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి,కిట్టు,నవీన్,రెడీమల శీను,తదితరులు పాల్గొన్నారు.

# మిక్సీ ఫంక్షన్ లో పాల్గొన్న దోమ మండల వైస్ ప్రెసిడెంట్ రామ్ గోవర్ధన్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: దోమ మండల గుండాల గ్రామంలో తుప్పల సప్న శంకరయ్య కుమార్తె మిక్సీ ఫంక్షన్ లో పుట్టు చీర వస్త్రాల్లో పాల్గొన్న దోమ మండల్ వైస్ ప్రెసిడెంట్ రామ్ గోవర్ధన్ రెడ్డి జైపాల్ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కార్య చెన్నయ్య అంజి రావణ్ దస్తయ్య బోయిన సాయప్ప కాశయ్య కాంగ్రెస్ సోషల్ మీడియా తుప్పల రాములు రెడ్డి వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య ముదిరాజ్ తద్విలు పాల్గొన్నారు...

## 16 వ వార్డులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి జూన్ 02, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో గల వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 16 వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ హాజరయ్యారు.అనంతరం వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చుడా కేసీఆర్ చచ్చుడా అనే నినాదంతో గట్టి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కెసిఆర్ చేసిన సేవలు మరవలేనివని గత పది సంవత్సరాల రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడప గడప కు అందాయని,భారతదేశం తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని వివిధ పథకాల అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సాయిబాబా, రామచంద్రం, నర్సింగారావు, రాజు, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాద పూజ





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో మరియు తమకు దూరంగా ఉంచే ఈ కాలంలో "తల్లిదండ్రులని పూజించి వారిని గౌరవించాలి" అనే సాంప్రదాయాన్ని మరొక్కసారి గుర్తు చేయడానికి "ఐరేని కుటుంబం" వారు "తల్లిదండ్రుల పాదపూజ" అనే కార్యక్రమాన్ని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించారు ఈ విధంగా రామాయంపేట చుట్టుపక్కల ఉన్న అన్ని గ్రామాల్లోనూ ప్రజలు తమ తల్లిదండ్రులని గౌరవించుకొని పూజించాలి అనే ఒక సందేశాన్ని వ్యాపింప చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బలగం మురలీధర్ గౌడ్ తెలియజేశారు.కని,పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులని దేవుళ్ళుగా పూజించడం మన బాధ్యత ,అదృష్టం.ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మా జన్మ ధన్యమైంది అని భావిస్తున్నాను అని తెలియజేశాడు జబర్దస్త్ అదిరే అభి, ఆరుగురు సోదరులు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి జూన్ 2: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్.అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ ఎంపీటీసీ పలుసం. రమేష్. తుర్కపల్లి ఎంపీటీసీ. తుమ్మల వెంకట్ రెడ్డి. శీలం స్వామి. బత్తిని రవి. ఉద్యమకారుల ఫోరం. నాయకులు మల్లం వెంకటేశం .జోగు అంజయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ మంటి రమేష్ మంటి లింగయ్య మంటి శంకర్ శ్రీనివాసచారి కదిరేని స్వామి .పబ్బు.స్వామి.కే బాబు. ఈతప మల్లేశం. బల్గూరి నరేష్ రెడ్డి. అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటమే పిఓడబ్ల్యూ లక్ష్యం

**- కామ్రేడ్ కె. రమ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు**







తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 : జిల్లా కేంద్రంలో ఆదివారం కామ్రేడ్ చింత లక్ష్మీ నగర్ ,కామ్రేడ్ సుశేణ ప్రాంగణంలో జూన్.2,3 తారీకు లలో నిర్వహిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కె . రమ టీచర్ గా పాల్గొని కుటుంబం వ్యక్తిగత ఆస్తి- రాజ్యం దాని పుట్టుక మనిషి జీవన విధానం గురించి వివరించారు.అంతకు ముందు పిఓడబ్ల్యూ జెండాను పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మొదటి క్లాసుకు పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి అధ్యక్షత వహించిగా ప్రారంభ ఉపన్యాసం మాసు లైన్ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ చేసి ప్రారంభించగా ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య వక్తగా వచ్చిన మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కె రమ మాట్లాడుతూ మనిషి ఈ భూమి మీద పుట్టినాడు ఎలాంటి తారతమ్యాలు,బంధాలు, అనుబంధాలు లేవని కాలక్రమంలో అవసరరీత్యా ఇవన్నీ ఏర్పడ్డాయని అన్నారు.మనిషి ఆటవిక సమాజంలో ఉన్నప్పుడు స్త్రీలదే పై చేయి ఉండి పెత్తనం చేసేవాళ్ళు, సంపద మొత్తం వారి చేతుల్లోనే ఉండేది అన్నారు.పురుషులు ఏది సంపాదించిన స్త్రీలకు ఇచ్చే వారు, చెప్పిన విధంగా నడుచుకునేవారు అన్నారు. కాలక్రమంలో బంధాలు ఏర్పడి మనువాదం వచ్చిన తర్వాత బ్రాహ్మణిజం విస్తరించి పితృసామ్య పాలన, పురుషాదిపత్య సమాజం పురుడుపోసుకున్నదని అన్నారు. ఈ పురుష ఆదిక్య సమాజంలో, పితృస్వామ్య పాలనలో స్త్రీలు బానిసలుగా పిల్లల్నికనే వస్తువులుగా చిత్రీకరిస్తూ, అటవీక న్యాయాన్ని అవలంబిస్తున్నారని అన్నారు.ప్రగతిశీల మహిళలమైన మనం మనువాదానికి, బానిసత్వానికి ,బ్రాహ్మణిజానికి కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రతి మహిళను చైతన్యవంతం చేసి, పితృస్వామ్య పాలన, బానిసత్వం, మనువాదం పోయే విధంగా పోరాట నేర్పాలని అన్నారు.

ఇది కేవలం ప్రగతిశీల మహిళలకే సాధ్యమవుతుందని అందుకే ప్రగతిశీల మహిళలు వీటిపై పోరాడుతూ సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు అవమానాలు వేధింపులు వీటన్నిటిపై పోరాడాలని పిలుపునిచ్చారు.రెండవ సేషన్లో మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణారెడ్డి భారత దేశ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర అరుణ,పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శిరోమణి, సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక , రాష్ట్ర నాయకులు ఝాన్సీ,గోదావరి,కల్పన,లలిత, సంధ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకలు పట్ల ఎంపీడీఓ నిర్లక్ష్య వైఖరి

**- జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.**

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 02: ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంలో చిగురుమామిడి ఎంపీడీఓ బాసం మధుసూదన్ మాత్రం నిర్లక్ష్య ధోరణితో పేలవంగా నిర్వహించారని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మండలములోని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆహ్వానించకపోవడం, కనీస సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. గతములో మండల పరిషత్ కార్యాలయములో జెండా కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో హాజరై వైభవంగా జరిగాయన్నారు.

అసలు అవతరణ దినోత్సవ వేడుకలు ఉన్నాయా లేవా అన్నట్లు నామమాత్రంగా నిర్వహించడం ప్రభుత్వ కార్యక్రమము పట్ల ఎంపీడీఓకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం కార్యక్రమాలతో పాటు పాలన అంశాలలో, విధుల నిర్వహణ పట్ల ఎంపీడీఓ స్వంత వ్యవహారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా నియంత పోకడలతో వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన పని తీరును జిల్లా కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశములో మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పోటు మల్లారెడ్డి, ఎంలగందుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నవీన్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్2): పార్టీ విజయం కోసం పనిచేసిన ప్రతి ఒక్క పార్టీ నాయకునికి, ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్యేలకు.... ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్.ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఎమ్మెల్సీ స్థానం గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేటీఆర్. ఈ గెలుపు మా పైన బాధ్యతను మరింత పెంచింది. ఈ విజయం మరిన్ని విజయాలకు దారితీస్తుందని విశ్వసిస్తున్నాం.కొడంగల్ నియోజకవర్గం నుండి సహకరించిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అభినదించారు.

## చేబర్తి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 02: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం లోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వరాష్ట్రం సాధించుకొని నేటికీ పది సంవత్సరాలు పూర్తవడంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామాలలోని పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పార్టీ అధ్యక్షులు వివిధ బిఆర్ఎస్ ముఖ్య నేతలు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని 2014 జూన్ రెండవ తేదీన ఆ కల సహకారమైందని అన్నారు.ఈ స్వరాష్ట్రం వెనుక ఎందరో మహనీయుల పోరాటం ఉందని అందులో శ్రీకాంత్ చారి లాంటి యువకుల ప్రాణత్యాగం, ఆత్మబలిదానాలు ఉన్నాయని,గుర్తు చేశారు.సాధించుకున్న స్వరాష్ట్రంలో తెలంగాణ పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని వందేళ్ల అభివృద్ధి చేసి చూపించారని అన్నారు.తెలంగాణను దేశంలోనే రాష్ట్రాలన్నింటిలో ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత మన కేసీఆర్ ది అని అన్నారు.రైతుల గురించి పేదింటి ఆడ బిడ్డల గురించి ఆలోచించే ఏకైక పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ అని మరోసారి మండల ప్రజలకు గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేశం,తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాబు అశోక్,ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,నాయకులు జయరాం, గాలేష్, కనకయ్య, పర్శరాములు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండల వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని, మండల వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ పంచాయితీల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లింగాల నిర్మలలక్ష్మణ్, తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కృష్ణారెడ్డి, మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ వద్ద ఎంపీడీఓ లక్ష్మప్ప, కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీల కార్యాలయాలతో పాటు, గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## దశాబ్ది ఉత్సవాలకు పిలుపు లేదు

**- ప్రజా ప్రతి నిధులకు ఆహ్వానం పంపాము**
**- ఎంపీడీవో బాసం మధుసూదన్ వివరణ**

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 02: మండలంలో జరుగుతన్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు మండల ప్రజాపరిషత్ కార్యలయం నుండి అహ్వాన్నం రాలేదని స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ ఎంపిడివో మధుసూదన్ పై అరోపించారు.ఈ విషయంపై జడ్పీటీసీ గీకురు రవీందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో విలేఖరు సమావేశం ఎర్పాటు చేసి మాట్లాడారు.మండల ఎంపిడివో మధుసూదన్ ఒంటెద్దు పోకడలు పోతున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం లో రాష్ట్ర సాధనకు అనేక పోరాలు చేశానని ,ప్రజాప్రతినిగా ఎన్నికైన నాకు ఎంపీడీవో ఆహ్వానం పంపకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయ్యాలని కోరారు.దశాబ్ది ఉత్సవాలకు పిలకుండా నిర్లక్ష్యం వహించిన ఎంపిడివో పైన మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకేలుతానని తెలిపారు.

### ప్రజా ప్రతినిధుల అందరికి ఆహ్వానం పంపాము: ఎంపిడివో

జడ్పీటీసీ చేసిన అరోపణలపై ఎంపిడివో మధుసూదన్ ను వివరణ కోరగా మండలంలోని ప్రజాప్రతినిధులకు అందరికీ మండల ప్రజా పరిషత్ కార్యలయం నుండి ఆహ్వానం పంపామని తెలిపారు.సబ్ అర్డినేటర్ ఆహ్వానం పత్రాలను పంపించాడని..జడ్పీటీసీ గీకురు రవీందర్ పైనా నాకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదన్నారు.ప్రతి ఓక్క ప్రజాప్రతినిధికి గౌరవం ఇస్తున్నామని పేర్కొన్నారు.

## గన్నారంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని రాయపర్తి మండలం గన్నారం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్పెషల్ ఆఫీసర్ గుమ్మడి వీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ను ఆవిష్కరించి అమర వీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జొంజుల కరుణశ్రీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి వుంది

**- డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**
**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు**





తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 : అమరుల త్యాగం, ఆరు దశాబ్దాల పోరాటం, తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆశీర్వాదం తో ఏర్పాటయిన తెలంగాణ రాష్ట్రం లో దశాబ్ది ఉత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా వుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మాజీ మంత్రి, సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను 1996 లోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాజీనామా చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. గత బిఆర్ ఎస్ పాలనలో తెలంగాణ విధ్వంసం జరిగిందని చెప్పారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ల నాయకత్వంలో సూర్యాపేట జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బిజెపి ప్రజల మధ్య విద్వేశాలు పెంచుతుందని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. జూన్ 4 వ తేదిన కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, వేములకొండ పద్మ, పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జాటోతు మకట్ లాల్, గాజుల రాంబాయమ్మ, పోలబోయిన నర్సయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 02, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ జాతీయ జెండా ను ఎగురవేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఇచ్చిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆంక్షలు నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రము ఇచ్చిందని అమరుల త్యాగంతో ఏర్పాటైన రాష్ట్రాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మరింత అభివృద్ధి దిశగా వెళుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కర్కపట్ల మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, అన్వర్, గణేష్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం

**- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం చేసినట్లు మెదక్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, సోమవారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరుగుతుందని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై ముందే శిక్షణ ఇచ్చామని అన్నారు. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను బి. వి. ఆర్. ఐ టి కాలేజ్ నర్సాపూర్ లో, సంగారెడ్డి పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియకొనసాగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ బీవీ ఆర్ ఐ టి ఆడిటోరియం లో ఉంటుందన్నారు. ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని,కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు.

జిల్లా పరిధి లోని మెదక్ -14 టేబుల్స్,20 రౌండ్ లు, నర్సాపూర్ 14 టేబుల్స్ -22 రౌండ్స్ సిద్దిపేట్ 14 టేబుల్స్ -20 రౌండ్లు, దుబ్బాక -14 టేబుల్స్ 19,రౌండ్స్ గజ్వేల్ -15 టేబుల్స్ ,22 రౌండ్స్ పటాన్ చెరు- 18 టేబుల్స్ ,23 రౌండ్స్ సంగారెడ్డి 14 టేబుల్స్ ,21 రౌండ్స్పోస్టల్ బ్యాలెట్ 18 టేబుల్స్ ,2 రౌండ్స్ మొత్తం 103 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి అర్ధరాత్రి నుంచే టోల్ చార్జీల మోత!



లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో వాహనదారులకు కేంద్రం భారీ షాకిచ్చింది.

దేశవ్యాప్తంగా పెరిగిన టోల్ ఛార్జీలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. 2025 మార్చి 31 వరకు ఇవి అమల్లో ఉంటాయి. ఈ మేరకు ఉత్తర్వులు రిలీజ్ అయ్యాయి. కాగా, ప్రస్తుతం ఉన్న టోల్ ఛార్జీలపై సుమారు 5 శాతం పెరగనున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. టోల్‌చార్జీలు పెంచేందుకు కేంద్రం కొన్నాళ్ల క్రితమే నిర్ణయించినా, ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేశారు.

## దుబ్బాక పట్టణంలో తూతూమంత్రంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకాలు




దుబ్బాక:జూన్02,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో తూతూమంత్రంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేడుకలకు దూరంగా ఉన్న దుబ్బాక ఎమ్మెల్యే మరియు దుబ్బాక మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దుబ్బాకలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో మరియు గాంధీ చౌరస్తా వద్ద దుబ్బాక మున్సిపల్ చైర్మన్ గన్నె వనిత భూమిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగా ఫలితమే తెలంగాణ సాధించామని ఆమె అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చావు నోట్లో తలకాయ పెట్టీ తెలంగాణ రాష్ట్రంలో సాధించారని అన్నారు. మరొక్కసారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,కౌన్సిలర్లు ఆస యాదగిరి,పులిగారి కల్పన ఎల్లం, లొంక రాజవ్వ లచయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీ కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో జాతీయ జెండా ఎగురవేసిన కరీంనగర్ జిల్లా DCHS డాక్టర్ కృష్ణ ప్రసాద్




హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జమ్మికుంట పట్టణం జూన్ 2: జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ మరియు వారి యొక్క ప్రాణాలను తెగించి మన తెలంగాణ కొరకు త్యాగమూర్తులైన ప్రతి అమరవీరులకు స్మరించుకుంటూ ఈరోజు మన హాస్పిటల్ నందు ఆ త్యాగమూర్తులు మన కొరకు తెలంగాణ తెచ్చిపెట్టిన రోజుగా గుర్తు పెట్టుకొని మనం వారికి నివాళులు అర్పించుకుంటున్న రోజు అని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోని, డాక్టర్ రమేష్ మెడికల్ చూపెట్టెంట్ జమ్మి గుంట, నజీముల్లా ఖాన్, (ఏవో, TVV) కరీంనగర్ జిల్లా హెడ్ క్వార్టర్, మరియు జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మైనార్టీ గురుకులంలో ఒకేషనల్ కోర్సులు ప్రారంభం

**– సంక్షేమ శాఖ జిల్లా అధికారిని రమాదేవి**

తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ), జూన్ 02: కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో గల బాలుర 2 మైనార్టీ గురుకులంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి రెండు ఒకేషనల్ కోర్సులు (ఎమ్.ఎల్.టి., సి.జి.ఎ) ప్రారంభిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని రమాదేవి, ఆర్.ఎల్.సి. గుల్బం శ్రీధర్ లు ఒక ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో మైనారిటీలకు 23 సీట్లు, ఇతరులకు ఏడు సీట్లు కేటాయించనున్నట్లు, కంప్యూటర్ గ్రాఫిక్స్ యానిమేషన్ కోర్సులో 30 సీట్లు మైనారిటీలకు, ఇతరులకు 10 సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

కోర్సులలో చేరే వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు, ఆసక్తిగల పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో ప్రిన్సిపల్ జబ్బార్ ను సంప్రదించాలని, డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులు కావడం తో పాటు, కోర్సులు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ జండా విష్కరణ

**– మున్సిపల్ చైర్మన్ పల్లి జితేందర్ గౌడ్**

తెలంగాణ కెరణం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.తెలంగాణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి,




కమిషనర్ దేవేందర్, కౌన్సిలర్లు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం జూన్ 02 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తాటిపర్తి శైలెందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ అమర వీరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి త్యాగం గొప్పదని కొనియాడారు, యూపిఏ చైర్మపర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు . గుండేటి జితేందర్ రెడ్డి మాజీ సర్పంచులు మురళి గౌడ్ తిరుపతి జగదీశ్వర్ రెడ్డి ఎంపిటిసిలు అనుమల మంజుల రంగు తిరుపతి గౌడ్ యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రావ్ మండల యూత్ అధ్యక్షుడు రమేష్ ఉప సర్పంచ్ లు సందీప్ రెడ్డి కుమార స్వామి .బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సోమిసెట్టి రమేష్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గాజుల విజయ్ మండల ఉపాధ్యక్షులు లింగారెడ్డి గొల్ల తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి సత్యం రాజయ్య శ్రీను లక్ష్మణ్ పోచయ్య నాయకులు మెర్గు నరేష్ గెల్లు శ్రీనివాస్ గాజుల లక్ష్మణ్ వెంకటస్వామి శశి తిరుపతి హరీష్ జితేందర్. వెనెంక శ్రీనివాస్ సురేష్ రాకేష్ నరేష్ కోటి తది తరులు పాల్గొన్నారు

## పురపాలక సంఘం కొడంగల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్2): ఉదయం గం. 08:25 ని.లకు మున్సిపల్ కమిషనర్ బి. బలరామ్ నాయక్ జాతీయ పతాకావిష్కరణ గావించడం జరిగినదిబి. ఇట్టి కార్యక్రమంలో భాగంగాబి, కోడంగల్ పట్టణం యందు వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా ప్రతి రోజు విధులు నిర్వహించి,నీటి సమస్యల కోసం పని చేసిన వాటర్ సప్లై సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిబిఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉష రాజేందర్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఆర్.పి. లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్2): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 7:30 నిముషాలకు గ్రామ పంచాయతీ మరియు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాఠశాల యాజమాన్యలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియా గాంధీకి పాలాభిషేకం



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం జూన్ 2: జమ్మికుంట గాంధీ చౌరస్తా లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సజ్జు భాయ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలోని సజ్జు భాయ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది మన సోనియమ్మ చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేశిని కోటి, సాయిని రవి, దిడ్డి రాము, పూదరి శివ రేణుక గౌడ్, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామాయంపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా జెండావిష్కరణ

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: మెదక్ జిల్లా రామాయంపేట మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ రజనీకుమారి తెలంగాణ 10 సంవత్సరాల ఉత్సవాలను జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ముందు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, రమ్య, ఇబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలంగాణ జెండా ఆవిష్కరించారు

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు కాస్తున్నందున ఆదివారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగరేశారు. జాతీయ గీతం పాడారు. అనంతరం హవేలీ గణపురం మండలంలో జెండా ఎగరవేస్తే జాతీయగీతం పాడారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ చంద్రపాల్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సుష్మ స్వరాజ్ సేవలను విస్మరించిన రేవంత్ రెడ్డి

**– అమరవీరుల ఆత్మలు ఘోషించేలా రేవంత్ రెడ్డి నిర్ణయాలు**

**– ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు**



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జూన్ 2: జమ్మికుంట పట్టణం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది తెలంగాణ వాదులు అమరులు కావడం జరిగిందని ఈ సందర్భంగా వారందరికీ శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని అన్నారు. నీళ్లు, నిధులు,నియామకాల కోసం జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆనాడు టిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి ఇతర పార్టీలు సబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ కోసం తీవ్రంగా పోరాడని గుర్తు చేశారు. ఒక దశలో సకలజనుల సమ్మె పేరిట అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడారని కానీ ఆనాడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో ఆలస్యం చేసిన కారణంగానే 1200 మంది తెలంగాణ వాదులు చనిపోయారని, దీనికి పూర్తి బాధ్యత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. ఒక దశలో తెలంగాణ రాదనేటువంటి నిరాశ, నిస్ప్రోహలతో ఉన్న తెలంగాణ ప్రజలకు అండగా నేనుంటానని ఆనాటి బిజెపి ప్రతిపక్ష నాయకురాలు స్వర్గీయ సుష్మా స్వరాజ్ గారు పార్లమెంటు వేదికగా తెలంగాణ ప్రజలు ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చూడడం కోసం బ్రతికి ఉండాలి అని చెప్పి పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడమే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేతం జారిచేస్తూ తెలంగాణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టండి బిజెపితో పాటు ఎన్డీఏ పక్షాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా మద్దతిస్తామని చెప్పడం జరిగిందని, ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే రాబోయే బిజెపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టే మొట్ట మొదటి బిల్లు ప్రత్యేక తెలంగాణ బిల్లు ఉంటుందని అన్నారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడడంలో సుష్మా స్వరాజ్ గారి పాత్ర ఎనలేనిదని, వారు భౌతికంగా లేనప్పటికీ వారు తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన కృషి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సుష్మ స్వరాజ్ గారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల ఉద్యమ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ గారు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. సాధ్యం కానీ అనేక రకాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజల చేత చీత్కరించబడుతుంని తెలిపారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో తెలంగాణ కోసం పోరాడిన బిజెపి పార్టీ నాయకులను ఆహ్వానించకపోవడం దుర్మార్గమని బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పోరాడిన సిపిఎం పార్టీని ఉత్సవాలకు పిలిచి తెలంగాణ కొరకు పోరాడిన బిజెపి పార్టీని పిలవకపోవడంలో అంతర్యం ఏమిటో రేవంత్ రెడ్డి చెప్పాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు డిమాండ్ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం సహకరించిన ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గార్లకు తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞులు తెలియజేస్తున్నానని చెప్పాడు కానీ, తెలంగాణ ప్రజల పక్షాన పార్లమెంట్ వేదికగా పోరాడినటువంటి సుష్మ స్వరాజ్ గారి పేరు తీయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. గతంలో తెలంగాణ ప్రజలకు అండగా సుష్మ స్వరాజ్ పోరాడిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఈరోజు అధికారిక కార్యక్రమంలో ఎందుకు సుష్మ స్వరాజ్ గారి పేరు తీయలేదో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇది పూర్తిగా తెలంగాణ ప్రజలను అవమానించడమేనని, తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరుల ఆత్మలు ఘోషిస్తాయని ఆగ్రహించారు. వెంటనే రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. లేనట్లయితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, కైలాసకోటి గణేష్ దొంతుల రాజకుమార్ మోతే స్వ

## తొనిగండ్ల గ్రామానికి చెందిన నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా సన్మానించారు.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: తెలంగాణ ఉద్యమ కారు నాగేశ్వర్ రావు గారినీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మల్కాజిగిరి లోకసభ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు మెయిన్ రోడ్ ఆల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సన్మానించడం జరిగిందని నాగేశ్వరావు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**– టీపిసిసి అధ్యక్షుడు చౌదరి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మెదక్ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## నువ్వుల గింజలపై తెలంగాణ రాష్ట్ర గీతం

హైదరాబాద్ అల్వాల్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు పూన ప్రదీప్ తన ప్రతిభతో శభాష్ అనిపించుకున్నాడు. తెలంగాణ యాస, భాష మన జీవనదులు అయిన గోదావరి, కృష్ణా నదులపై ఉన్న మమకారంతో ప్రదీప్ కుమార్ తనదైన పద్ధతిలో నువ్వుల గింజలపై తెలంగాణ రాష్ట్ర గీతం లిఖించి చూపరులను అబ్బుర పరిచాడు. కాగా గతంలో ప్రదీప్ కుమార్ అనేక అవార్డులు, రివార్డులు సైతం సొంతం చేసుకున్నాడు.



# రాజ్యాంగ మూలానే తెలంగాణ ఏర్పడింది

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్**



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి : మెదక్ జిల్లా నర్సాపూర్ లో గల జాతీయ మాల మహానాడు ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నర్సాపూర్ లో నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో చిన్న రాష్ట్రాల వల్లనే దేశం అభివృద్ధి చెందుతుంది అనీ ఆ రోజుల్లోనే ముందుగా ఆలోచన చేసి రాజ్యాంగంలో పొందుపరిచిన రాష్ట్రాల విభజన వలన తెలంగాణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఘనత పూర్తిగా అంబేద్కర్ కు చెందుతుంది అని జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరు సంజీవ తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ యువజన అధ్యక్షులు దాడిగా నరేష్ ఉపాధ్యక్షులు తలారి శ్రీకాంత్ గుమ్మడి పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు సందర్భంగా అచ్చంపేట పట్టణంలో సంబరాలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 2): మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపు సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకుంటూ బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఫలితాల్లో ఈరోజు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పై అఖండమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపొందడం జరిగిందని.ఈ గెలుపుతో బీఆర్ఎస్ రేణులో ఉత్కంఠాన్ని రేపుతూ మరింత బలోపేతాన్ని బాధ్యతను పెంచినట్టు కార్యకర్తలు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు ఫోన్ సందేశం ద్వారా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ చెంప చెల్లుమన్నట్లు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు తీర్పు ఇచ్చారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరికొన్ని రోజుల్లో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి చెప్పు చెల్లుమనే విధంగా తీర్పు ఇవ్వనున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను, ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: ప్రత్యేక తెలంగాణ తమది తమకు కావాలని ఆంధ్ర పాలకుల కబంద హస్తాల నుండి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని అన్ని ఓర్చి, పోలీస్ కేసులు,జైలులో మగ్గి,నీళ్ల, నిదులు, నియామకాల కొరకు కుల, మత,వర్ణ విభేదాలు లేకుండ తెలంగాణ రాష్ట్రం సాదించిన తెలంగాణ అమరవీరులు, ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ఉద్యమ కారులను ఉద్యమ సమయంలో అన్ని వదులుకుని పోరాటం చేస్తే, తెలంగాణ రాష్ట్రం సాదించిన తర్వాత బీఆర్ఎస్ కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా త్యాగం ఉద్యమ కారులది, భోగం మీదా రాష్ట్ర ప్రభుత్వం మాకు అన్ని విదాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులను ఆదుకొని సంక్షేమ పతకాలన్ని వర్తింపచేయాలని తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ ఐక్యవేది అధ్యక్షుడు పోలీస్ దేవత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ అమరుల త్యాగం మరువలేనిది

**– డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 2): తెలంగాణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివని డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమరులు విరోచిత పోరాటం చేసి తెలంగాణ సాధన కోసం 1200 మంది ప్రాణ త్యాగం వలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని. దశాబ్దం కాలం గడుస్తున్న సందర్భంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించుకోవడం తెలంగాణ ప్రజలు బాధ్యతగా భావించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల కుటుంబాలను ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం.

# జిల్లా ఎస్పీ కార్యాలయం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పథకాన్ని నిర్ణయిస్తారు

**– జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పతాకావిష్కరణ సందర్భంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి మాట్లాడుతూ ముందుగా అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఆయన కోరారు.తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని,ఎంతో మంది గొప్ప, గొప్ప వ్యక్తులు తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని అన్నారు.అదే విదంగా పోలీసు శాఖ లో పనిచేసే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా ప్రజల సేవయే ధ్యేయంగా పనిచేస్తు తెలంగాణ పోలీసు సేవలను ప్రజలకు అందించి తెలంగాణ పోలీసుకు మరియు జిల్లా పోలీస్ శాఖకు మరింతగా మంచి పేరు వచ్చేవిధంగా పనిచేయాలని అన్నారు, అదేవిధంగా కలిసి కట్టుగా పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు, జిల్లాలో ఉత్తమ పనితీరు కనభరిచిన డి.ఎస్.పి సైదులు, కొల్చారం ఎస్.ఐ గౌస్,మల్లప్ప ఏ ఎస్ ఐ తూప్రాన్,రవీందర్ హెడ్ కానిస్టేబుల్ అల్లాదుర్గ్,అశోక్ ఏ ఆర్ ఎస్ ఐహెడ్ క్వాటర్, యం.డి.షాహెద్ ఆలీ ఏ ఆర్ హెచ్ సి హెడ్ క్వాటర్ , యం.డి. ఫసియుద్దీన్ ఏ ఆర్ హెచ్ సి హెడ్ క్వాటర్ ఎస్పీ డాక్టర్ బాలస్వామి చేతుల మీదుగా సేవా పతకాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి తో పాటు,జిల్లా మెదక్ డి.యెస్.రాజేష్, ఎస్.బి. సి.ఐ.సందీప్ రెడ్డి, ఆర్.ఐ నాగేశ్వర్ రావు,సి.ఐ లు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది, ఎస్.బి. సిబ్బంది, డి.సి.ఆర్.బి. సిబ్బంది మరియు ఐ.టి. కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కౌంటింగ్ అబ్జర్వర్లు.



కలెక్టర్ ఉదయ్ కుమార్. తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 2): జూన్ 4 న నిర్వహించే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ కౌంటింగ్ అబ్జర్వర్లుగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వచ్చిన కౌంటింగ్ అబ్జర్వర్లను కలెక్టర్ ఉదయ్ కుమార్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.కౌంటింగ్ అబ్జర్వర్లు కలెక్టర్ తో సమావేశమై కౌంటింగ్ వివరాలు, ఎన్నికల సిబ్బంది కేటాయింపులు తదితర అంశాలపై చర్చించాలి. హర్యానా రాష్ట్ర 2002 సంవత్సరం సివిల్ సర్వీస్ అధికారి సత్పాల్ శర్మ కు వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల కౌంటింగ్ అబ్జర్వర్ గా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. మరో కౌంటింగ్ అబ్జర్వర్ గా మహారాష్ట్ర కు చెందిన 2009 సంవత్సరం బ్యాచ్ ఐఏఎస్ అధికారి రుచేస్ జైవన్షీ నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నరని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది వివరాలను అబ్జర్వర్లు ఆన్లైన్లో పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బంది రెండోవ విడత రాండమైజేషన్ సోమవారం కౌంటింగ్ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, తదితరులు ఉన్నారు.


# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం 02 జూన్ దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా తాశీల్దార్ కార్యలయంలో తాశీల్దార్ శేఖర్ జాతీయ జెండ ఎగుర వేయగా మండల ప్రజాపరిషత్ కార్యలయంలో ఎంపిపి కూనమల్ల లక్ష్మీ లింగన్న మండల వెటర్నరి ఆపీస్ కార్యలయంలో మండల వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ స్తానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఉమసాగర్ పిఏసిసి ఎస్ కార్యలయంలో అద్యక్షులు గోలి రత్నకర్ మండల ప్రాథమిక వైద్యశాఖా కార్యలయంలో డాక్టర్ శ్రవన్ జాతీయ జెండ ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇదెవిదంగా వివిద శాఖాల కార్యలయంలో ఆయశాఖాల అదికారులు జాతీయ జెండ ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు ఈ కార్యక్రమంలో నాయిబ్ తాశీల్దార్ ఆర్ ఐ రాజేశ్వరి ఎంపిడీఓ రవీందర్ రెడ్డి ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ ఏపిఓ అనీల్ ఏపిఎం చంద్రకళ రాజరాంపల్లి ఎంపిటీసి గాజుల మల్లేశం మండల రెవెన్యూ సిబ్బంది మండల ప్రజాపరిషత్ కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముత్తంగి భూదయ్య నియామకం

**– భూదయ్యకు నియామక పత్రాన్ని అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక:జూన్02,(తెలంగాణ కెరటం): అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మండల ఉపాధ్యక్షులుగా ముత్తంగి భూదయ్య (చాకలి భూమయ్య ) కు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మాట్లాడుతూ, మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన మండల ఉపాధ్యక్షులు గజబింకార్ అశోకుని మే 14 వ తారీఖున సస్పెండ్ చేయడం జరిగిందని మండల ఉపాధ్యక్షుడిగా ముత్తంగి భూదయ్య(చాకలి భూమయ్య) ఆదివారం రోజున నియమించడం జరిగిందని తెలిపారు.

ఇక పై ఎవరైనా పార్టీ ఉపాధ్యక్షుడు అని చెప్పుకుంటే పార్టీకి సంబంధం లేదని దీనిని మీడియా మిత్రులు మరియు ప్రజలు గమనించగలరు అని మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాల గౌడ్,తాజా మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, గుండా శంకర్, టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, భూంపల్లి భీమ్రావు, ఉత్తం నరేష్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కిసాల్ సెల్ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, సేవాదళ్ మండల అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 2: వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ వేడుకల్లో జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి , కోటిరెడ్డి అడిషనల్ కలెక్టర్,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా రేవెల్లి శ్రీకాంత్ ఎన్నిక



తెలంగాణ కెరటం, మందమర్రి టౌన్, జూన్ 02: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కష్టపడి పని చేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ఉన్నత పదవులు వరించాయి. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన రేవెల్లి శ్రీకాంత్ కు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినటువంటి యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బి వి శ్రీనివాస్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జ్ మాజిద్ ఖాన్,జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పదవి రావడానికి సహకరించిన మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,చెన్నూరు శాసనసభ్యులు వివేక్,బెల్లంపల్లి శాసనసభ్యులు వినోద్ అలాగే నన్ను వెన్నంటూ ఉండి ప్రోత్సహించిన చెన్నూరు నియోజకవర్గ పిసిసి సభ్యులు నూకల రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఇచ్చినటువంటి పదవికి పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపారు.

## అజాగ్రత్త పొగ తాగి పడి వేయడంతో ఈరోజు కామారెడ్డి పట్టణంలోని NGOS కాలనీ లో మంటలు చెలరేగాయి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2: అజాగ్రత్త పొగ తాగి పడి వేయడంతో ఈరోజు కామారెడ్డి పట్టణంలోని **NGOS** కాలనీ 14 వార్డులో మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, వెంటనే స్పందించి ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి మంటలు అర్పించే వరకు అక్కడే ఉండి పూర్తిగా మంటలు ఆర్పే వరకు అక్కడే ఉండి కాలనీవాసులకు ఏ ఇబ్బంది కాకుండా చూడడం జరిగింది.

# ఆసుపత్రి వర్గాల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 2): ఆస్పత్రి వర్గాల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో గల ప్రియాంక ఆసుపత్రిలో జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రిలో నిండు గర్భిణి మృతి చెందడంతో మృతురాలి బంధువులు ఆస్పత్రి ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మృతురాలి బంధువులు మాట్లాడుతూ ఆసుపత్రి లో వైద్యుల నిర్లక్ష్యంతోనే గర్భిణీ మృతి చెందిందని బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిండు గర్భిణీ మృతికి కారణమైన ప్రియాంక ఆసుపత్రి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆయుర్వేద దినోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్ ముదిరాజ్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: పరిగి పురపాలక సంఘం ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం :- పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ పరిగి పురపాలక కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్,ఈ కార్యక్రమంలో కమిషనర్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ క్రీడాకారునికి మంత్రి పొన్నం ఆర్థిక సహాయం...

**- మధ్యప్రదేశ్ టూర్ కి ఎంపికైన మట్టెల శివ కుమార్...**

**- జిల్లాకు మంచి పేరు తేవాలని మంత్రి పిలుపు..**






తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 02: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు మట్టెల శివకుమార్ మధ్యప్రదేశ్ టూర్ కి ఎంపికయ్యారు. విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే టూర్ కు కావలసిన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలిచారు. మధ్యప్రదేశ్ లో జరిగే క్రికెట్ పోటీల్లో దాదాపు 5రోజులపాటు శివ పాల్గొననున్నారు. గత ఆరు నెలలుగా హైదరాబాద్ లోని ప్రముఖ క్రికెట్ అకాడమీ అయిన ఎన్ఎస్సి క్లబ్ లో హెడ్ కోచ్ లవన్ పటేల్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఈ 6నెలలు అహర్నిశలు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాడు. శివ టాలెంట్ ను గుర్తించి కోచ్ లవన్ పటేల్ హైదరాబాద్ ఎన్ఎస్ఈ జట్టులో స్థానం కల్పించాడు. మంత్రి స్పందిస్తూ శివకు ఎల్లవేళలా తోడుంటానని కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తేవాలని ఆర్థిక సాయం చేస్తూ శివకు అన్నివేళలా తోడుంటానని హామీ ఇచ్చారు. శివ తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డికి, గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు నరేందర్ సింగ్, మల్లేశం, షాబుద్దీన్ బోయిని వేణు, మట్టెల లక్ష్మణ్, బోయిని ప్రవీణ్, తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 2: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా అధికారులు, నాయకులు, కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు ఎస్పి డాక్టర్, బాలస్వామి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు అన్ని కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# పోడు భూముల జోలికొస్తే రణ రంగమే

**- ఎన్నికల ముందు పోడు భూములకు పట్టాలు ఇస్తామన్న సీతక్క మాట నిలబెట్టుకోవాలి.**

**- సిర్పూర్ ( టి ) ఎంఎల్ఏ డా.పాల్వాయి హరీష్ బాబు**



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) : జూన్ 02: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలు అవ్వగానే ఫారెస్ట్ అధికారులను ఉసిగొలిపి పోడు భూముల స్వాధీనానికి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని దానాపూర్, సిర్పూర్ ( టి5 ) నియోజకవర్గం లోని పెంచికల్ పేట, సిర్పూర్ మరియు బెజ్జూరు మండలాల్లో పోడు భూముల స్వాధీనానికి ఫారెస్ట్ అధికారులు పూనుకోవడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు పోడు భూములకు పట్టాలు ఇస్తామన్న ఇన్చార్జి మంత్రి సీతక్క ఇప్పుడు తన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. పోడు భూముల జోలికి వస్తే పోడు రైతులతో కలిసి రణ రంగమే సృష్టిస్తామని హెచ్చరించారు.

వెంటనే ఇటువంటి కవ్వింపు చర్యలను మానుకోవాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. అలాగే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పత్తి మరియు వరి విత్తనాల కొరత తీవ్రంగా ఉన్నదని, వెంటనే వ్యవసాయ అధికారులు దృష్టి సాధించి విత్తనాలు అందు బాటులో ఉండే విధంగా చొరవ తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, ఆసిఫాబాద్ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున యాదవ్, కొలిపాక కిరణ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక: జూన్2, (తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మరియు మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మరియు భూంపల్లి భీ్రమావు మాట్లాడుతూ, తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకి దక్కుతుందని అందుకే తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ ని తెలంగాణ దేవతగా కొలుస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు దశాబ్ది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ కోసం అమరులైన అమరుల త్యాగాలు మరువలేనిది అని ఈ సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. రాష్టంలో ఉన్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, గుండా శంకర్, టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కిసాల్ సెల్ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, సేవాదళ్ మండల అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 2): జూన్ 4న జరగబోయే నాగర్ కర్నూల్ లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కౌంటింగ్ అబ్జర్వర్స్ రుచేస్ జైవన్షీ, సత్పాల్ శర్మ లతో కలిసి కలెక్టర్ ఉదయ్ కుమార్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ఈనెల 4వ తేదీన చేపట్టనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి వస్తువులు, మొబైల్‌ఫోన్లు అనిమతి లేదని తెలిపారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందిని జూన్ 4న ఉదయం 5.30 గంటలలోగా కేంద్ర ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్ సమక్షంలో ర్యాండమైజేషన్ చేసి టేబుళ్ల వారీగా కేటాయిస్తామని తెలిపారు. ప్రతీ కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో జూన్ 4న ఉదయం స్ట్రాంగ్ రూములను తెరవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, అల్లంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ప్రత్యేకంగా 14 టేబుల్ లను ప్రతి టేబుల్ కు ఒక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

కౌంటింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రాలలో 17 సీసీ కెమెరాల చొప్పున మొత్తం 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతీ ఒక్కరు వారి వారి విధులను అంకితభావంతో నిర్వర్తించే రెండు విడుదల శిక్షణను ఇదివరకే అందజేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్? కేంద్రంలోకి సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్? పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

కౌంటింగ్? ఏజెంట్ల వద్ద, సిబ్బంది వద్ద కూడా సెల్ ?ఫోన్లు ఉండవని చెప్పారు. కౌంటింగ్? కేంద్రంలో ప్రతి మూల కవర్? చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు.

స్ట్రాంగ్? రూమ్? నుంచి లెక్కింపు కేంద్రం వరకు, బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 2): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవటం మరియు తెలంగాణ ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను గౌరవించి సన్మానించుకోవడం జరుగుతుందని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి ని గౌరవించి సన్మానించారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకమాలు నినాదం పైన ఏర్పడినదని, ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చ కొరకై తెలంగాణ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని, అచ్చంపేట నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమం మొదటిసారిగా జేఏసీగా ఏర్పడి నియోజకవర్గంలో ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సబండ వర్గాల, ప్రజల అందరి పోరాట కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.

అచ్చంపేట నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులు అందరు కలిసి ఒక జేఏసీగా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న క్రమంలో హైదరాబాదులో కూడా అచ్చంపేటలో మాదిరిగానే జేఏసీ ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో శ్రీ ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన తెలంగాణ జేఏసీ ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఘనత ఈ యొక్క అచ్చంపేట నల్లమల్ల గడ్డకు దక్కిందన్నారు.

### ఉద్యమాలకు అడ్డా నల్లమల:

రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఉద్యమకారులను గౌరవిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తూ కుటుంబాలను కూడా ఆదుకోవడం జరుగుతుందని, 50 రోజుల్లో కూడా తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు మేనిఫెస్టోలో అమలుపరిచిన విధంగా అందరికీ అన్ని విధాలుగా న్యాయం చేయడం జరుగుతుందని, సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే
ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు అమరవీల కుటుంబాలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశానికి విచ్చేసిన ఉద్యమకారులు అమరవీరుల కుటుంబ సభ్యులు అందరిని కూడా సన్మానించడం జరుగుతుందన్నారు.

# చిన్నారి నా ఆశీర్వదించిన పి రామచంద్రారెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: దోమ మండల గుండాల గ్రామంలో తుప్పల శంకరయ్య కుమార్తె మిక్సీ ఫంక్షన్ లో పుట్టు చీర వస్త్రాల్లో పాల్గొన్న పి రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ హెూటల్ బాలప్ప కాంగ్రెస్ సోషల్ మీడియా తుప్పల రాములు దయానంద్ గౌడ్ జింగు అంజయ్య మల్లేష్ మధుసూదన్ రెడ్డి వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య ముదిరాజ్ తద్వీలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఘన సన్మానం మున్సిపల్ చైర్మన్ అశోక్ ముదిరాజ్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: పరిగి పురపాలక సంఘం ఉద్యమకారులను సన్మానించిన పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన అప్పటి యువకులు ఇప్పటి యువ కౌన్సిలర్లు రవికుమార్, రవీంద్ర, మునీర్ పూలమాల శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిషనర్ కౌన్సిలర్స్ పురపాలక అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల గ్రామంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..

**- జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించిన విద్యార్థులు..**

**- జై తెలంగాణ నినాదాలతో మువ్వన్నెల జెండా ఎగురవేత**








దోమ మండల్ గుండాల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను పంచాయితీ కార్యదర్శి మోహన్ ఎగురవేసి విద్యార్థులచే రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలో ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి కేశవులు గ్రామ పెద్దలు జగత్ రెడ్డి బసప్ప యూత్ వైస్ ప్రెసిడెంట్ బోయిన్ బాలరాజ్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దోమ దస్తయ్య చెన్నయ్య శ్రీనివాస్ అంజయ్య వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమిష్టి కృషితో ఎంతోమంది విద్యార్థుల అమరవీరుల ప్రాణత్యాగమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని వారు కొనియాడారు. సాధించిన తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు, సంతోషంగా ఆత్మగౌరవంతో కూడిన సమానత్వాన్ని పాటించడం కోసం రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మెరుగు కావడంతో పాటు సాటి సామాన్య మనిషి కూడా సమానత్వ జీవనంలో అభివృద్ధి చెందాలని రాజ్యాంగం రాసిక చిన్న రాష్టాలతోనే అభివృద్ధి సహకారం జరుగుతుందని

# కార్యకర్తలకు అండగా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే .రామ్మోహన్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: పరిగి మండలం రాపోలు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు మరణించడంతో సమయానికి అందుబాటులో లేకపోవడం వల్ల ఈరోజు రాపోలు గ్రామానికి చేరుకొని తన కుమారుడు అయినా కాంగ్రెస్ కార్యకర్త రాకేష్ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఏం బాధపడవద్దు ఎలాంటి కష్టాల్లో అయినా మీకు తోడుగా నేనుంటా ధైర్యంగా ఉండండి అని భరోసా కల్పించడం జరిగింది.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు పరశురాం రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ పరిగి మండల కోశాధికారి ఈశ్వర చారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి సామెల్ యువ నాయకులు శేఖర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో సిపిఐ కీలక పాత్ర

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 2: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగడి బజార్ లోని జాతీయ జెండాను అందె అశోక్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయస్థాయిలో ఒకే మాట ఒకే బాటగా నిర్ణయం తీసుకొని అనేక అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా రాష్ట్రం సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిల్ యాదగిరి, డిహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సీపీఐ మండల నాయకులు నంగి కనకయ్య, ఏఐటీయూసీ మండల గజ్జల సురేందర్, రజిత, మౌనిక, ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారి హామీతో సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 2): తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో అచ్చంపేట మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా టెంటు వేసుకొని మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిద్ధమయ్యారు ఈ సమ్మెకు సిఐటియు సంఘం తమ సంపూర్ణ మద్దతు తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్మికుల సమ్మె చేస్తున్న సమ్మె శిబిరానికి సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకుని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి కార్మికులకు ఏప్రిల్ నెల జీతం మొత్తం చెల్లించాలని చెప్పడంతో కార్మికులు సమ్మె సమ్మెను విరమింప చేశారు.

ఈ సమ్మె శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్ సమ్మె శిబిరాన్ని చెరుకుని,ఈ సమ్మెలో కూర్చున్న కార్మికులందరూ ఏప్రిల్ నెల జీతం తక్కువ రావడంతో సమ్మెబాట పట్టినారని, మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన వీరికి జీతం తక్కువ రావడం అనేది జరిగిందిని ఉన్నారు.ఈ పొరపాటును మున్సిపాలిటీ అధికారులు సరిచేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఎవరైతే మున్సిపాలిటీ అధికారులు కార్మికుల పైన తేడాలు చూపెడుతున్నటువంటి వారిని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మే నెల జీతం కూడా చెల్లించాలని అన్నారు ఇచ్చిన మాట 8మున్సిపాలిటీ అధికారులు తప్పితే ఇదే సమ్మెను పునరావృత్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ మున్సిపాలిటీ కార్మికులు సాయిలు ,పాండు, కృష్ణ శంకర్, వెంకటయ్య,మహిళా కార్మికులు బాలమ్మ, బోగమ్మ, కృష్ణమ్మ సక్కమ్మ శాంతమ్మ కార్మికులందరూ పాల్గొన్నారు

# తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది

**– తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తుంది.**

**– తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**









తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 2): తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పీరియడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి కలెక్టర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాము అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి నేటికి పది వసంతాలు పూర్తి చేసుకొని పదకొండవ వసంతంలోకి అడుగు పెట్టి నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ఏ ఆశయం తో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరినీ కోరారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదన్నారు. సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నది. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, ప్రజల సహకారంతో అన్ని రంగాలలో మనము కలసి పయనిద్దామని చెప్పారు.తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, జిల్లాలో 7.38 లక్షల ఎకరాలకు రూ.369.21 కోట్ల నిధులను విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మే 6వ తేదీలోగా నేరుగా జిల్లాలోని 3 లక్షల 08 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం విన్నూతంగా రైతు నేస్తం కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాలలో 4 రైతు వేదికల నుంచి రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులతో ముఖాముఖి మాట్లాడే ఏర్పాట్లు చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, మన జిల్లాలో 778 పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, జూన్ నెలలో పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్ర మంతట బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

గత శాసన సభ మరియు లోక్ సభ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును అధిక సంఖ్యలోవినియోగించుకున్నందున జిల్లా ప్రజలకు మరియు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుటకు సహకరించిన అన్ని స్థాయిల ఉద్యోగులకు మరియు ప్రజా ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్య వాదములు తెలియజేశారు. మన జిల్లాను అభివృద్ధి పథములో ఉంచడానికి గాను, పని చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ దిశ నిర్దేశిస్తున్న గౌరవ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులకు, జిల్లా మంత్రివర్యులకు, గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు మరియు గౌరవ శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారము అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మరియు శాంతి భద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా అధికారులకు, వారి సిబ్బందికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలలో అవగాహన కలిగిస్తూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్న పత్రికా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు మరియు జిల్లా ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే, అధికారులు పూలమాల శాలువాతో సన్మానించారు.తెలంగాణ సారథి కళాకారుల బృందం అమరవీరులను స్మరిస్తూ వీరుల్లారా వీర వనితల్లారా అనే గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 2): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మరియు పురపాలక కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు డా.బి.అర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో స్థానిక ఆర్డీవో కార్యాలయం లో జాతీయ జెండా ఎగరవేసి నియోజకవర్గం ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న క్రమంలో అచ్చంపేట పట్టణం లో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పై ఏర్పడి న ఈ తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాల ప్రజలు కూడా ఉద్యమంలో పాల్గొన్నారని, ఎందరో తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీల కుటుంబాలను ఉద్యమ నాయకులను గౌరవించుకుంటూ వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, అదే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి తెలంగాణ మలిదశ, తొలిదశ, ఉద్యమకారులు , అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించే కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులు అమరవీల కుటుంబ సభ్యులు ప్రజలు అభిమానులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, మహిళలు, కవులు, కళాకారులు, ప్రజాసంఘాలు, అందరు కూడా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో పతాక ఆవిష్కరణ






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: పోలీస్ అధికారులు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, లి ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెద్ద కోడూరు గ్రామ శివారు సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అడిషనల్ డీసీపీ రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినవోత్సవం జరుపుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధి గురించి కృషి చేస్తూ అభివృద్ధి పదంలో నడుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల త్యాగధనుల ఫలితం ఈ ఆవిర్భవ దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. లా అండ్ ఆర్డర్ దృశ్య సిద్దిపేట జిల్లాలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ఈ మానవ జన్మకు సార్థకత ఉంటుందని తెలిపినారు అధికారులకు సిబ్బందికి సూచించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ఇన్స్పెక్టర్లు శ్రీధర్, గురు స్వామి, శ్రీధర్ గౌడ్, శేఖర్, విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు కుమార్, ధరణి కుమార్, రాజేష్, సూపరిండెంట్లు మరియు కమిషనర్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం నారాయణపేట (జూన్02): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం మొగ్ధంపూర్ గ్రామంలో గల తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాన్ని కొరకై తెలంగాణలో నాలుగుకోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షనే కాకుండా, ప్రజల అస్తిత్వపు ఆత్మగౌరవ పోరాటం ఈ తెలంగాణ. అమరవీరుల పోరాటం ఫలితంగా ఎందరో మహనీయుల యోగదానంతో అరవైయేండ్ల తండ్లాటను జయించి, రాష్ట్రాన్ని సాధించుకున్న మహత్తర మహిమాన్విత నేల ఇది. అమరవీరుల ఆత్మార్పణమే రాష్ట్ర సాకారమై, దశాబ్ది ఉత్సవమై నిలిచిన ఈ సందర్భంగా అమరవీరులకు అంజలి ఘటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మొగ్ధంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల భాస్కర్ ఉపాధ్యక్షుడు జంజర్ల అశోక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంజర్ల నరసింహులు ఎస్ మొనప్ప పెంట మీద నారాయణ గ్రామ పెద్దలు. దళిత మోర్చా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మకాయల గోపాల్ కొనింటి హనుమంతు నిమ్మకాయల కురుమయ్య మాజీ ఉపసర్పంచ్ మోహన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి నరసింహులు ఫీల్డ్ అసిస్టెంట్ రాములు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు






తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 2: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను మరియు భారత రాష్ట్ర సమితి జెండాను ఎగరవేసి అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ మరియు శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్ సేట్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ విటల్, కోషన్స్ సభ్యులు లాయక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు బషీద్, విజయ్ బుజ్జి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు చిస్తి,నాయకులు సంగప్ప,ఉబెడ్, షాహిర్, లక్ష్మణ్ నాయక్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.